
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సంగారెడ్డి 5 మెదక్

జిల్లాల వార్తలు

గురువారం 17 అక్టోబరు 2024



ప్రతి గింజనూ ప్రభుత్వమే కొంటుంది

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు
- పాతూరు, శానాయవల్లి, అక్కన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

8

ఆర్టీసీకి కలిసొచ్చిన దసరా

రెండు రోజుల్లో రూ.3.50 కోట్ల ఆదాయం

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : దసరా పండగ ఆర్టీసీకి కలిసొచ్చింది. పండగ సందర్భంగా ఆర్టీసీ రీజియన్ వ్యాప్తంగా 593 ప్రత్యేక బస్సులు నడిపింది. సాధారణ రోజులతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు. దీంతో మెదక్ రీజియన్‌కు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీ వసూలు చేసిన విషయం తెలిసిందే. తిరుగు ప్రయాణంలో భాగంగా ఈ నెల 14, 15వ తేదీల్లో సుమారు రూ.3.50 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ నెల 14న మెదక్ డిపోకు రూ.29.21 లక్షలు, నారాయణఖేడ్‌కు రూ.15.59 లక్షలు, నర్సాపూర్‌కు రూ.7.39 లక్షలు, సంగారెడ్డికి రూ.27.22 లక్షలు, జహీరాబాద్‌కు రూ.31.92 లక్షలు, సిద్దిపేటకు రూ.33.96 లక్షలు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌కు రూ.26.99 లక్షలు, దుబ్బాకకు రూ.11.70 లక్షలు, అదే విధంగా 15 వ తేదీన మెదక్ డిపోకు రూ.29.30 లక్షలు, నారాయణఖేడ్‌కు రూ.17.9 లక్షలు, నర్సాపూర్‌కు రూ.5.22 లక్షలు, సంగారెడ్డికి రూ.24.71 లక్షలు, జహీరాబాద్‌కు రూ.29.67 లక్షలు, సిద్దిపేటకు రూ.27.91 లక్షలు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌కు రూ.22.8 లక్షలు, దుబ్బాకకు రూ.10.46 లక్షల ఆదాయం వచ్చిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. దసరా పండుగకు ముందు వారం రోజుల పాటు ప్రయాణికుల రద్దీ అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపగా రీజియన్ వ్యాప్తంగా రోజుకు సుమారు రూ.90 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.



సంగారెడ్డి కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ(ఫైల్)



విధుల్లో చేరిన కొత్త టీచర్లు

కేటాయించిన బడుల్లో రిపోర్ట్.. సర్కారు బడులకు నూతన కళ



సంగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయినింగ్ రిపోర్టు ఇస్తున్న టీచర్లు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. టీచర్ ఉద్యోగార్థులుగా నియమితులైన వారికి మంగళవారం సంగారెడ్డిలోని జడ్పీహాల్‌లో కౌన్సెలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు జాయినింగ్ రిపోర్టును అందజేశారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 391 జాయినింగ్ రిపోర్ట అందజేశారని డీఈవో కార్యాలయ వర్గాలు తెలిపాయి. కొత్త టీచర్ల రాకతో సర్కారు బడుల్లో నూతన కళ సంతరించుకున్నది. ఇటీవల జరిగిన టీచర్ల బదిలీల్లో కొందరు టీచర్లు బదిలీ అయినప్పటికీ రిలీవ్ కానీ వారు కూడా బుధవారం రిలీవై బదిలీ అయిన పాఠశాలకు వెళ్లి రిపోర్టు చేశారు.

ముగిసిన రెండో విడత ప్రవేశాలు

సంగారెడ్డి మెడికల్ కాలేజీలో ఇప్పటివరకు 141 మందికి అడ్మిషన్

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల(జీఎంసీ)లో 2024-25 బ్యాచ్‌కు సంబంధించిన ఎంబీబీఎస్ ఫస్టియర్ ప్రవేశాలు తుది దశకు చేరాయి. ఇప్పటికే ఆలిండియా కోటా కింద 13 మంది కళాశాలలో చేరిన విషయం తెలిసిందే. రాష్ట్ర కోటా కింద రెండో విడత ప్రవేశాల్లో భాగంగా 128 మంది వైద్య విద్యార్థులు అడ్మిషన్ పొందారు. బుధవారంతో రెండో విడత ప్రవేశాల ప్రక్రియ ముగిసింది. తదుపరి విడతలో మిగిలిన మరో తొమ్మిది మంది వైద్య విద్యార్థులు అడ్మిషన్ పొందడంతో 150 సీట్లు భర్తీ కానున్నాయి. అడ్మిషన్ కోసం వచ్చిన ఎంబీబీఎస్ విద్యార్థుల ధ్రువపత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధామాధురి క్షుణంగా పరిశీలించి ప్రవేశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఆ తండ్రి తన ఇద్దరు కుమార్తెలు.. అల్లుడు.. మనవరాళ్లతో కలిసి బంధువుల ఇంట్లో జరిగే పండుగకు వెళ్లాడు. అంతా కలిసి ఆనందంగా గడిపి తిరుగు ప్రయాణమయ్యాడు. మనవరాళ్లతో.. బిడ్డలతో హాయిగా సాగుతున్న ఆ ప్రయాణం తనతో పాటు తన పిల్లలకు, వారి పిల్లలకూ చివరి ప్రయాణం అని ఏ మాత్రం ఊహించలేకపోయాడు.

ఒకే ప్రమాదంలో ఏడుగురు.. అందులో ఒకే కుటుంబానికి చెందిన వారు చనిపోయిన ఘటన మూడు తండాల్లో విషాదం నింపింది. వీరు ప్రయాణిస్తున్న మార్గంలో వెల్దుర్తి-ఉసిరికపల్లి వద్ద రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. అంతేకాకుండా రోడ్డుపై గుంతలూ ఎక్కువగా ఉన్నాయి. ఈ కుటుంబం ప్రయాణిస్తున్న కారు ఆ గుంతల్లో పడి అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టి.. ఎగిరి పల్టీలు కొడుతూ పక్కనే ఉన్న వాగులో పడిపోయింది. అంతా క్షణాల్లోనే జరిగిపోయింది.



నుజ్జునుజ్జయిన కారు

మృత్యుఘోష



రోదిస్తున్న బంధువులు



మృతదేహాలు

చెట్టును ఢీకొట్టి.. వాగులోకి దూసుకెళ్లిన కారు.. ఏడుగురు మృతి

- ఎల్లమ్మ పండుగకు వెళ్లి.. తిరిగిరాని లోకాలకు
- భార్యాభర్త.. వారి ఇద్దరు కుమార్తెలు.. కుమార్తెల పిల్లలు దుర్మరణం
- ప్రమాదం నుంచి బయటపడ్డ అల్లుడు
- మూడు తండాల్లో విషాదం

శివ్వంపేట/నర్సాపూర్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : శివ్వంపేట మండలం ఉసిరికపల్లి చౌరస్తా నుంచి వెల్దుర్తి వెళ్లే రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురిని మృత్యువు కబళించింది. వారంతా అల్లుడి కారులో సొంత డ్రైవింగ్‌తో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాంపల్లితండాలోని బంధువుల ఇంట్లో జరిగిన ఎల్లమ్మ ఉత్సవాలకు మంగళవారం వెళ్లారు. బుధవారం తిరుగు ప్రయాణం కాగా మరో అరగంటలో నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండలం తాళ్లపల్లితండాకు చేరుకుంటారనగా ఈ ఘోరం చోటుచేసుకున్నది. కారు ఉసిరికపల్లి సమీపంలో మన్నెనోని వాగు వద్ద చెట్టును బలంగా ఢీ కొట్టి ఎగిరి పల్టీలు కొడుతూ వాగు నీటిలో పడింది. కారులో ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా డ్రైవింగ్ చేస్తున్న నాన్‌సింగ్ మాత్రమే తీవ్రగాయాలపాలై బయటపడ్డాడు.

(తరువాయి ఏడో పేజీలో)



డోలు వాయిస్తున్న కళాకారుడు

కళా ఉత్సవ్ అదుర్స్

ఉత్సాహంగా జిల్లాస్థాయి పోటీలు



జానపద నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మెదక్ అర్బన్, అక్టోబరు16 (ఆంధ్యజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న కళా ఉత్సవ్‌లో భాగంగా రెండురోజులపాటు స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో జరగనున్న జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలను డీఈవో రాధాకిషన్ బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలిరోజు పోటీల్లో సంప్రదాయ నృత్యం, జానపద నృత్యం, చిత్రలేఖనం, వాయిద్యాల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను వెలికితీసే మంచి వేదిక కళా ఉత్సవ్ అన్నారు. చదువుతోపాటు వివిధ రకాల కళల్లో ఆసక్తిని కలిగి ఉండాలని, కళలు సృజనాత్మకతను పెంచుతాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, న్యాయ నిర్ణేతల కమిటీ కన్వీనర్ రామేశ్వరప్రసాద్, ఉపాధ్యాయులు నర్సింగరావు, అంజాగౌడ్, మాధవరెడ్డి, ప్రవీణ్, వంశీ, శశిధర్‌గౌడ్, గోపాల్, లక్ష్మీప్రసన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



టాస్క్‌ఫోర్స్ బైక్.. ఇక ట్రాఫిక్‌కు చెక్

అత్యవసర సమయాల్లో త్వరితగతిన స్పందించడం కోసం, జిల్లా కేంద్రం, పట్టణాల్లో నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ రద్దీని నివారించడానికి అధునాతన సాంకేతిక కలిగిన పది టాస్క్‌ఫోర్స్ బైక్‌లను సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ఎస్ఎస్‌సీ) చైర్మన్‌గా ఉన్న ఎస్పీ రూపేష్ అందుబాటులోకి తీసుకొచ్చారు. బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, కలెక్టర్ క్రాంతి బైక్‌లను జెండా ఊపి ప్రారంభించారు.

\- సంగారెడ్డి క్రైం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి)



బైక్‌పై మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రాంత ప్రీతితోనే ప్రగతి

- భవిష్యత్‌లో ప్రధాన టూరిజం స్పాట్‌గా సింగూరు
- వైద్యారోగ్య శాఖ మంత్రి

ప్రైవేట్ డిగ్రీ కళాశాలలపై బకాయిల భారం

- ఫీజురీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బంది
- నిరవధిక బంద్ బాటలో యాజమాన్యాలు
- మూడేళ్లుగా రూ.6 కోట్ల మేర బకాయిలు
- మెదక్ జిల్లాలో 10 డిగ్రీ కళాశాలలు

మెదక్ అర్బన్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాటపట్టాయి. మెదక్ జిల్లాలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.6 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కళాశాలల నిర్వహణకు కొన్నేళ్లుగా ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు భారంగా మారాయి. ఆయా కళాశాలల నిర్వాహకులు సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. దాంతో డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి.

విద్యాసంవత్సరం పూర్తయ్యేలోపు అందాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలలను నడపలేకపోతున్నామని యాజమాన్యాలు వాపోతున్నాయి. 2021-22 విద్యాసంత్సరం వరకు 16 కళాశాలలు ఉండగా... ప్రస్తుతం 10కి తగ్గడమే నిదర్శనమంటున్నారు. 2021-22 ఏడాదికి సంబంధించి 10 శాతం, 2022-23కు సంబంధించి 70 శాతం, 2023-24కు సంబంధించి 100 శాతం, మూడేళ్లుగా ఆయా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.6 కోట్ల మేర ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు బకాయిలు రావాల్సి ఉందంటున్నారు. అధ్యాపకుల వేతనాలు, భవనాల అద్దెలు, విద్యుత్ బిల్లులు, యూనివర్సిటీ రుసుములు, ఇతర చెల్లింపులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మెదక్‌లో మూతపడిన ప్రైవేట్ డిగ్రీ కళాశాల

ఇబ్బందుల్లో యాజమన్యాలు.. విద్యార్థులు

ఫీజురీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో యాజమాన్యాలతో పాటు విద్యార్థులూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఫీజులు బకాయి ఉండడంతో టీసీ తదితర సర్టిఫికెట్లు ఇవ్వడానికి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయి. ఫీజు బకాయి చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారు. ప్రభుత్వం విడుదల చేస్తే మీరే తీసుకోండి, ఫీజులు మాత్రం చెల్లించాలని స్పష్టం చేస్తుండడంతో కళాశాలలో వాగ్వాదాలు జరుగుతున్నాయి.

4 వేల మంది విద్యార్థులు

మెదక్ జిల్లావ్యాప్తంగా 10 ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉండగా.. 4 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. దసరా సెలవులు తర్వాత సోమవారం పునఃప్రారంభం కావాల్సిన డిగ్రీ కళాశాలలు తెరుచుకోలేదు. జిల్లావ్యాప్తంగా మెదక్, తూప్రాన్, రామాయంపేట, చేగుంట, నర్సాపూర్, పెద్దశంకరంపేట తదితర పట్టణాల్లో కళాశాలలను మూసి ఉంచారు. బకాయిలు విడుదల చేయాలని రెండురోజులుగా ర్యాలీలు నిర్వహిస్తూ నిరసనను తెలుపుతున్నాయి.

సర్కార్ నిర్లిప్తత విడనాడాలి



ప్రతి ఏడాది వేలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో సర్కార్ నిర్లిప్తత విడనాడాలి. కాలేజీల నిర్వహణకు చేస్తున్న అప్పులను తీర్చలేక మానసిక ఆందోళనకు గురవుతున్నాం. బకాయిల కోసం పలువురు మంత్రులను, అధికారులను కలిసినా ప్రయోజనం లేకపోవడంతో బంద్ పాటించక తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేయాలి.

- వలిశెట్టి సత్యనారాయణ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు

గతమెంతో ఘనం.. లక్ష్యానికి దూరం

ఆశించినస్థాయిలో జరగని పాలసేకరణ
ప్రైవేటు డెయిరీలతో విజయ డెయిరీకి నష్టం
నారాయణఖేడ్‌లో పాల శీతలీకరణ కేంద్రం దుస్థితి 7

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్
- చిన్నశంకరంపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆకస్మిక తనిఖీ 8

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అభివృద్ధికి వారధులుగా మారాలి

● డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అభివృద్ధికి వారధులుగా మారాలని డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం ఆకాంక్షించారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థుల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 22వ తేదీవరకు వారంరోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వలంటీర్లు వారి పరిజ్ఞానాన్ని రైతులతో పంచుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శివప్రసాద్, ఏడీఏ వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారి రవితేజ, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేషట్ డీన్ డా.నరేంద్రారెడ్డి, జిల్లా ఏరువాక కోఆర్డినేటర్లు రాహుల్, సరిత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

భూమికి భూమి.. లేదా ఎకరాకు రూ.2 కోట్లు ఇవ్వాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నర్సాపూర్, అక్టోబరు 16: తమ భూములు జాతీయ రహదారికి అతి సమీపంలో ఉండటమే కాకుండా.. ఎకరాకు రెండుకోట్లకు పైగా పలుకుతుందని దానికి తగ్గట్టు పరిహారం ఇస్తేనే ట్రిబుల్‌ఆర్ రోడ్డు కోసం భూములు ఇవ్వడానికి అంగీకరిస్తామని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట రైతులు బుధవారం ఆర్డీవో జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు ట్రిబుల్ ఆర్ కోసం ఉన్న భూములు ఇస్తే ఎట్లా బతకాలన్నారు. పైగా ఇక్కడ భూముల ధరలు బహిరంగ మార్కెట్‌లో ఎకరాకు రెండు కోట్లకు పైగా పలుకుతుండగా ఇప్పటికీ ఎంత ఇస్తారో స్పష్టత లేదని, అందువల్ల తమకు భూమికి భూమి లేదా ఎకరాకు రెండుకోట్లు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవోను కోరారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల
"యాక్షన్ కింగ్ అర్జున్" మరియు "జెడి చక్రవర్తి" కాంబినేషన్‌లో వస్తున్న "హై ఓల్టేజీ" యాక్షన్ ఎంటర్‌టైనర్



సంధ్య 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రేపే బ్రహ్మాండమైన విడుదల



రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం 1.30pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 9.30pm
SUCHIN CINEMAS LLP THRU NTR CINEMAS 9030161717

రేపటి నుండి మల్టిప్లెక్స్ - 200/-, సింగిల్ స్క్రీన్ - 150/-
WATCH AND ENJOY WITH YOUR FAMILY AT LOWEST PRICE



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.15,9.15

విజయవంతమైన 3వ వారం




సుదర్శన్ 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

రేపే బ్రహ్మాండమైన విడుదల




ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.15pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
CITADEL CREATIONS THRU PARAMJYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.50pm
ఆసోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
జీఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm
మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.30pm
నెక్లెస్ సత్య - కూడిగూడ 7.55pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
నెక్లెస్ సత్య - కావాడిగూడ 9.45pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం 7.20pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 6.25pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
BGM STUDIO RELEASE

GLOBAL CINEMAS RELEASE

రేపు వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు

● 19న క్రికెట్‌కు..

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 18న సంగారెడ్డి శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలలో వెయిట్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సంగారెడ్డిలోని జిల్లా కోర్టు సమీపంలోని ఎంఎస్ క్రికెట్ అకాడమీలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో అండర్-17 బాలుర, బాలికల ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఉదయం 9 గంటల వరకు ఒరిజినల్ బోనాఫైడ్‌తో హాజరుకావాలని సూచించారు. వివరాలకు వెయిట్ లిఫ్టింగ్ అయితే 9000609038, 9177250577, క్రికెట్‌కు సంబంధించి 6281440401, 95057966 88 నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రాంత ప్రీతితోనే ప్రగతి

● వనరుల సృష్టితో ఆర్థిక భద్రత, ఉపాధి అవకాశాలు
● భవిష్యత్‌లో ప్రధాన టూరిజం స్పాట్‌గా సింగూరు
● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ
● పలు మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనరసింహ

పుల్‌కల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రాంతంపై ప్రీతి ఉంటేనే ప్రగతి సాధిస్తామని, వనరుల సృష్టితో ఆర్థిక భద్రత, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక విద్యా శాఖల మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. పలుకల్ మండలంలోని శివంపేట గ్రామంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో రూ.125 కోట్లతో నిర్మించతలపెట్టిన సమీకృత గురుకుల పాఠశాల భవన సముదాయ నిర్మాణ పనులకు జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ శెట్కార్, కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డిలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం విద్య, వైద్య రంగాల్లో వెనుకబడి ఉందని, వాటి అభివృద్ధికి కృషి చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతానన్నారు. బస్వాపూర్ శివారులో సమీకృత గురుకుల పాఠశాలతో అనేక మార్పులు రానున్నాయన్నారు. భవిష్యత్‌లో సింగూరు ప్రాజెక్టు ప్రధాన టూరిజం స్పాట్‌గా మారనుందన్నారు. రూ.168 కోట్లతో సింగూరు కాలువల సిమెంటు లైనింగ్ పనులకు వారం పది రోజుల్లో శంకుస్థాపన చేస్తామన్నారు. సన్నధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు. జిల్లాలో 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఖరీఫ్ సీజన్‌లో 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఇటీవల డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, శిక్షణ కలెక్టర్ మనోజ్, డీఆర్‌డీవో జ్యోతి, డీసీవో కిరణ్‌కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య శివంపేట పీఏసీఎస్ చైర్‌పర్సన్ పల్లె సరోజసంజీవయ్య డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, పుల్కల్, చౌటకూర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, నాయకులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, రాములు, ఈశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాల ఏర్పాటు

నారాయణఖేడ్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే సత్వరం వైద్యమందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పరిధిలోని మండల కేంద్రమైన నిజాంపేటలో రూ.కోటి 56 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డిలతో కలిసి ప్రారంభించారు.

నియోజకవర్గానికి ఒక నర్సింగ్ కళాశాల

కంగ్టి , అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం వాసర్‌లో రూ.125 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం పనులకు జహీరాబాద్ ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి శంకుస్థాపన

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలో రూ.2.50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించతలపెట్టిన కలెక్టర్ క్యాంపు కార్యాలయం భవన నిర్మాణానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ధర్నా

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, డివిజన్ నాయకులు అనిల్, సిద్ధేశ్వర్, సాత్విక్, శివ, దినేష్, శ్రీకాంత్, హర్షిత్, అశ్విని, పల్లవి, రోషిని, శ్రీనిధి, మల్లేశ్వరి, శర్మ, అనిల్, అశోక్‌రెడ్డి, ఉపేందర్; పాల్గొన్నారు.



సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మృత్యుఘోష

చెట్టును ఢీకొట్టి.. వాగులోకి దూసుకెళ్లిన కారు.. ఏడుగురు మృతి

(ఐదో పేజీ తరువాయి)

వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారే అయిన పక్కపక్క తండాల్లో నివసిస్తున్నారు. శివ్వంపేట మండలం తాళ్లపల్లితండాకు చెందిన దనావత్ శివరామ్(55), దనావత్ దుర్గి(45) భార్యాభర్తలు. శివరామ్ కుమార్తె జగ్యతండాకు చెందిన మాలోత్ అనిత(30) ఆమె కుమార్తెలు మాలోత్ హిందు(14), మాలోత్ శ్రావణి(12). శివరామ్ మరో కుమార్తె బీమ్లాతండాకు చెందిన డ్రైవర్ నాన్‌సింగ్ భార్య గుగులోత్ శాంతి(38), వారి కుమార్తె గుగులోత్ మమత(16) చనిపోయింది. వారంతా వ్యవసాయ పనులు చేస్తూ జీవించేవారు. కాగా మమత శివ్వంపేటలోని కస్తూర్బా పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నది. ఈ ప్రమాదంతో మూడు తండాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



సంఘటన స్థలంవద్ద డీఎస్పీ తదితరులు

బంధువుల ఇంట్లో ఉత్సవానికి వెళ్లిన దనావత్ శివరామ్‌కు దుర్గి రెండో భార్య. ఇతని మొదటి భార్యకు మొత్తం నలుగురు కుమార్తెలు, ఓ కుమారుడు. దుర్గికి పిల్లలు కలుగలేదు. నలుగురు కుమార్తెల్లో మొదటి, రెండో కుమార్తె తండ్రి వెంట ఎల్లమ్మ పండుగకు వెళ్లారు. మిగిలిన ఇద్దరు కుమార్తెలు, కుమారుడు రాలేదు. అయితే అనిత భర్త మోహన్ లారీ డ్రైవర్ కాగా దావత్‌కు హాజరుకాలేకపోయాడు. దీంతో కుటుంబంలో ఆ ఒక్కడి ప్రాణాలైనా మిగిలాయి.

అతివేగం, మద్యం సేవించడమే కారణమా?

కారు నడుపుతన్న నామ్‌సింగ్ బంధువుల ఇంటి వద్ద నిర్వహించిన దావత్‌లో పాల్గొని మద్యం సేవించి కారు నడిపి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అసలే ఆ రోడ్డు అధ్వానంగా ఉంటుంది.. ఆపై వేగంగా నడపడంతో పాటు నిర్లక్ష్యంతో కారు అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొట్టడం ఇంతమంది మృతికి కారణమై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. డ్రైవింగ్ చేసిన వ్యక్తి మద్యం సేవించాడా లేదా అనే విషయమై కూడా విచారిస్తున్నట్లు తెలిపారు.



సంఘటన స్థలంవద్ద బంధువుల రోధన

మృతుదేహాలు తూప్రాన్ ఆసుపత్రికి తరలింపు

ఏడుగిరి మృతదేహాలను తూప్రాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. కాగా గాయాలకు గురైన నామ్‌సింగ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ శివారులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టంకు గురువారం ఉదయం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

తాగిన మైకంలో యువరైతు ఆత్మహత్య



యాదయ్య (ఫైల్)

తొగుట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : తాగిన మైకంలో యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తొగుట మండలం కాన్గల్ గ్రామంలో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. తొగుట పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు ముడికే యాదయ్య(40) మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు రోజు మాదిరిగా ఇంటి నుంచి వెళ్లిపోయిన యాదయ్య మద్యం తాగి అదే మత్తులో గ్రామ శివారులోని ముచ్చర్ల నరసయ్య వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడి భార్య ఐలవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపారు.

కుటుంబ సమస్యలతో వివాహిత..



సౌమ్య(ఫైల్)

చేర్యాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ సమస్యలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్నది. వివరాల్లోకి వెళ్లితే చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పెంటపర్తి సౌమ్య (22) కుటుంబ సమస్యలతో మనోవేదనకు గురవుతున్నది. దీంతో మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన చుట్టుపక్కల వారు ఆమెను చికిత్స నిమిత్తం చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సిద్ది పేట ఏరియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి 11 నెలల కూతురు, భర్త ఉన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి

దుబ్బాక, అక్టోబరు16: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే మిరుదొడ్డికి చెందిన సూకురి బాగయ్య(50) తన భార్య ఎల్లవ్వతో కలిసి ద్విచక్రవాహనంపై దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామానికి శుభకార్యం కోసం వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా స్థానిక పాత ఎల్లమ్మ దేవాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం వారి బైకును ఢీకొట్టడంతో బాగయ్య అక్కడికక్కడే మృతి చెందగా, భార్య ఎల్లవ్వకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు దుబ్బాక ఎస్ఐ గంగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి..

మాసాయిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. కామారెడ్డి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట మండల కేంద్రంలోని శ్రీనివాసనగర్ రైల్వేస్టేషన్ బంగారమ్మ ఆలయం సమీపంలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తిని నిజామాబాద్ వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి రైల్వే ఆసుపత్రికి తరలించారు.

కుప్పకూలి వ్యక్తి ..

శివ్వంపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పశువులకు పచ్చి మేత కోయడానికి వెళ్లిన వ్యక్తి కుప్పకూలి మృతి చెందిన సంఘటన మండలంలోని చండి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొబ్బిలి మహిపాల్‌రెడ్డి(60) చండి శివారులోని తన పొలానికి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు పొలానికి వెళ్లి చూడగా అతడి మృతదేహం కనిపించింది.

ప్రణాళిక శాఖ పుస్తకం ఆవిష్కరణ

మెదక్ అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల్లో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 తెలియజేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఛాంబర్ ప్రణాళిక శాఖ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యప్రణాళిక అధికారి బద్రీనాథ్, డీఈవో రాధాకిషన్, డీఎస్‌వో రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రణాళిక శాఖ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు

జిన్నారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన లక్ష్మిబాయి 100వ పుట్టిన రోజు వేడుకలను బుధవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 1924లో జన్మించిన ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

చిన్న గ్రామంలో ఏడుగురికి టీచర్ ఉద్యోగాలు

రేగోడు అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో చిన్న గ్రామమైన మర్పల్లిలో ఒకేసారి ఏడుగురు టీచరు ఉద్యోగాలు సాధించి నియామక పత్రాలను పొందారు. గ్రామానికి చెందిన ఉల్లి అంబదాస్, చాకలి శ్రీశైలం, చాకలి అనూష, చిన్నం రామకృష్ణ, సున్నాయిల నవీన్, బంక లక్ష్మి, బండి నాగలక్ష్మి కొలువులు సాధించారు. ఈ విషయమై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రేగోడు పట్టణానికి చెందిన ముగ్గురు గొల్ల మహేష్ యాదవ్, ఆదిత్య గౌడ్, నరేష్ టీచర్ ఉద్యోగాలు సాధించారు.



టీచర్ పోస్టింగ్ ఆర్డర్‌ను అందుకుంటున్న మర్పల్లి గ్రామ అభ్యర్థులు

విగ్రహ ధ్వంసంపై ఆందోళన

● కేసు నమోదు



పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న భక్తులు

సదాశివపేట, సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపల్ పట్టణం మాణిక్రప్రభు మందిరం ఆవరణలోని హనుమాన్ మందిరంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు గణపతి దేవుడి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. బుధవారం ఉదయం పూజల కోసం మందిరానికి వెళ్లిన భక్తులు ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ మహేష్‌గౌడ్ సిబ్బందితో కలిసి అక్కడి చేరుకుని ఘటన వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గణపతి విగ్రహం ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్, పలు హిందూ సంఘాల అధ్వర్యంలో భక్తులు, ప్రజలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నిందితులను 24 గంటల్లో అరెస్టు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రూపేష్‌కు వినతి పత్రం అందజేశారు.

పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్టు

వర్గల్, అక్టోబరు 16 : మండలంలోని సింగాయిపల్లి గ్రామ శివారు లోని పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడు కోకోజి వెంకటస్వామిని గౌరారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ నిందితుడు వెంకటస్వామి మంగళవారం రాత్రి మద్యం సేవించి పెద్దమ్మ తల్లి విగ్రాహాలను ధ్వంసం చేశాడన్నారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జగదేవ్‌పూర్‌లో..



గజ్వేల్ రూరల్ : కొడకండ్ల గ్రామంలో నేలకొరిగిన వరిపంట

అకాల వర్షం.. అపార నష్టం

గజ్వేల్ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. వందల ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

పలు గ్రామాల్లో..

జగదేవ్‌పూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జగదేవ్‌పూర్ మండలంలో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన వర్షానికి వివిధ గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. జగదేవ్‌పూర్, దౌలాపూర్, పీర్లపల్లి, ధర్మారం, మునిగడప తదితర గ్రామాల్లో పొట్టకు వచ్చి గొలుసు దశలో ఉన్న వరి పంట నేలకొరిగింది. చేతికందే సమయంలో పంటలు దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టంపై అంచనా వేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

పిడుగుపాటుకు కాడెద్దులు మృతి

దౌల్తాబాద్, అక్టోబర్16 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు రెండు కాడెద్దులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన రైతు గజ్వేల్ రాములుకు తన రెండు కాడెద్దులను మంగళవారం సాయంత్రం గ్రామ చివరన వేప చెట్టుకు కట్టేశాడు. బుధవారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో వేపచెట్టుపై పిడుగు పడడంతో రెండు ఎద్దులు మృతి చెందాయి. వీటి విలువ సూమారు రూ.లక్షపైనే ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.



మృతి చెందిన ఎద్దులు



బడిలో గ్రామస్తులు ఏరిన నత్తలు

నత్తలతో తిప్పలు

● ముప్పిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల గోడలపై పాకుతున్న వైనం
● తరగతి గదుల్లో ఉండలేక విద్యార్థుల అవస్థలు

మనోహరాబాద్, అక్టోబర్ (ఆంధ్రజ్యోతి) 16: ప్రభుత్వ పాఠశాలలో నత్తల బెడదతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలో ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ బడి పక్కనే అడవి ఉండడంతో పెద్ద ఎత్తున నత్తలు తరగతి గదుల్లోకి వస్తున్నాయి. పాఠశాల ఆవరణ, గోడలకు ఎక్కడ చూసినా నత్తలే దర్శనమిస్తుండడంతో విద్యార్థులకు గదుల్లో ఉండలేక తిప్పలు తప్పడంలేదు. దీంతో బుధవారం కొందరు గ్రామస్థులు పాఠశాలకు చేరుకుని నత్తలను ఏరి కుప్పలుగా పోశారు. అంతేకాకుండా బడిలో తాగునీరు, మరుగుదొడ్ల వ్యవస్థ దుర్భరంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నత్తల నివారణకు చర్యలు తీసుకోవడంతోఆపటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

WANTED
★ DADDYSROAD VEHICLE SAFETY QR DECAL మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ పెట్రోల్ అలవెన్సెస్ + ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్, డిగ్రీ& ఆపైన. సెల్:833060976
AJH-189828

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

గతమెంతో ఘనం..



ఖేడ్‌లో పాలశీతలీకరణ కేంద్రం, ప్రాసెసింగ్ దృశ్యం



లక్ష్యానికి దూరం

- ఆశించినస్థాయిలో జరగని పాలసేకరణ
- ప్రైవేటు డెయిరీలతో విజయ డెయిరీకి నష్టం
- నారాయణఖేడ్‌లో పాల శీతలీకరణ కేంద్రం దుస్థితి

నారాయణఖేడ్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు పాలసేకరణలో జిల్లాలోనే అగ్రగామిగా ఉన్న నారాయణఖేడ్ పాల శీతలీకరణం కేంద్రం ద్వారా నేడు ఆశించిన స్థాయిలో పాలసేకరణ జరగడం లేదు. ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలు సకాలంలో అందకపోవడంతో పాటు బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల పాల ఉత్పత్తిదారులు ప్రైవేటు డెయిరీలవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందకే..

విజయ డెయిరీ ద్వారా పాల ఉత్పత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న లీటరుకు రూ.4 చొప్పున ప్రోత్సాహం 2020మే నుంచి చెల్లించాల్సి ఉంది. దీనికి తోడు బిల్లులు ప్రతీ 15 రోజులకు ఒకసారి ఉత్పత్తిదారులకు చెల్లించాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా చెల్లించడం లేదు. ఇప్పటి వరకు మూడు విడతల బిల్లులు ఉత్పత్తిదారులకు చెల్లించాల్సి ఉంది. ప్రైవేట్ డెయిరీలు విజయ డెయిరీ కంటే అధికంగా ప్రతీ 10రోజులకోసారి బిల్లులు చెల్లిస్తున్నారు. దీంతో పాల ఉత్పత్తిదారులు ప్రైవేట్ డెయిరీలవారిని ఆశ్రయిస్తున్నారు.

గతంలోనే నయం..

దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఖేడ్‌లో పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తొలుత బస్టాండ్ పక్కన పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ ఆ కేంద్రం స్థాయి విస్తరణ కోసం ఐదేళ్ల క్రితం క్రితం నమ్లీ మేట్ శివారులో ఏర్పాటు చేశారు. మొదట్లో 12 వేల లీటర్ల సేకరణ సామర్థ్యం ఉన్నప్పుడు, ప్రతి రోజూ రెండుసార్లు సేకరణ జరిగేది. ప్రస్తుతం 30 వేల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం 5 వేల లీటర్ల సేకరణ మాత్రమే జరుగుతుంది. సీజన్‌లో రోజుకు 12 వేల లీటర్ల వరకు సేకరించగల్గుతున్నారు.

రైతులకు సంక్షేమంలో విజయా డెయిరీ

నారాయణఖేడ్ పరిధిలో 7 కొనుగోలు కేంద్రాలు ఉండగా, 63 సహకార సంఘాలు ఉన్నాయి. మొత్తం 1,800 మంది రైతుల నుంచి ప్రతి రోజూ పాలను విజయా డెయిరీవారు సేకరిస్తున్నారు. రైతులకు డబ్బు కూడా ఆన్‌లైన్ ద్వారా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. గేదె పాల ధర లీటర్‌కు అత్యధికంగా రూ.56, ఆవు పాల ధర లీటర్‌కు రూ.44.10 చొప్పున చెల్లిస్తున్నారు. రైతులకు ప్రోత్సాహకంగా ఫీడ్ బ్యాగ్‌లతో పాటు వైద్యశిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఉత్పత్తిదారుల నుంచి లాభసాటి ధరకు మిగులు పాలను సేకరిస్తున్నప్పటికీ, ప్రైవేటు డైరీల వల్ల పాల సేకరణ ఆశించినస్థాయిలో ఉండడం లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా పాల ఉత్పత్తిదారుల పిల్లలకు ఉత్తమ ఫలితాలు సాధిస్తే రూ.2 వేల ప్రోత్సాహకం, జేఈఈ ద్వారా ఐఐటీలో ప్రవేశంపొందినవారికి రూ.2 వేలు, సివిల్ సర్వీస్ పరీక్షల్లో విజయం సాధించినవారికి రూ.10 వేలు, ఎవరైనా పాలఉత్పత్తిదారు చనిపోతే దహన సంస్కారాలకు రూ.5 వేలు, స్టీలు పాల క్యాన్లు ఇస్తున్నారు. ఇన్ని రకాల ప్రోత్సాహకాలు ఇస్తున్నా, ఇంకా ఆశించినస్థాయిలో సేకరణ జరగడంలేదని పలువురు చెబుతున్నారు.

అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం



నారాయణఖేడ్ పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో పాల సేకరణను పెంచడానికి, ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. సబ్సిడీపై దాణా ఇవ్వడమే కాకుండా, విజయ ముద్రతో క్యాన్లు, ప్రతిభ కనబర్చిన పాల ఉత్పత్తిదారుల పిల్లలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఇన్ని రకాలుగా పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం పాటుపడుతున్న పడే విజయ డైరీకే పాలను సరఫరా చేయాలని రైతులను కోరుతున్నాం.

- రాములు, మేనేజర్

-= సంక్షిప్తం =-

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జిన్నారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కోసం ఈ నెల 17న విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు అధికారులు తెలిపారు. గుమ్మడిదల 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈలు రవీందర్, వెంకటేశ్వర్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జహీరాబాద్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలపాలిట వరమని కొనియాడారు. కార్యక్రమంలో హుగ్గెల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణికి రూ.60వేలు, రాజుకు రూ.27,500 చెక్కులను అందజేశారు.

● నర్సాపూర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలం హస్తల్‌పూర్ గ్రామానికి చెందిన బుత్తలరామమ్మకు సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద వైద్య కోసం రూ. 16వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నర్సాపూర్‌లోని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి స్వగృహంలో చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడితో పాటు గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల్లో చెత్త వేయొద్దు

నారాయణఖేడ్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మురుగు కాల్వల్లో చెత్తను వేయవద్దని 2వ వార్డు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్ అన్నారు. ఖేడ్‌జంట గ్రామమైన మంగల్‌పేటలో మెయిన్‌రోడ్డులో పక్కనున్న మురుగుకాల్వల్లో చెత్త పేరుకు పోయి మురుగునీరు నిలిచి పోవడంతో స్థానికులు బుధవారం సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెళ్లి పరిశీలించారు. మున్సిపల్‌కార్మికులతో చెత్తను తొలగింపజేశారు.

కొండా లక్ష్మణ్ విగ్రహం ఏర్పాటుకు వినతి

సదాశివపేట, అక్టోబరు 16: పట్టణ పరిధిలోని గొల్లగూడెం బైపాస్ జంక్షన్ వద్ద కొండా లక్ష్మణ్ బాపుజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి అందజేసిన వారిలో ఆనంద్, శివరాజ్, తదితరులు ఉన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



అనిల్‌కుమార్(ఫైల్)

పాపన్నపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రం గా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్థులు, మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఇసుపేట్ గ్రామానికి చెందిన కుంట అనిల్ మంగళవారం రాత్రి తన స్నేహితుడితో కలిసి మెదక్ నుంచి స్వగ్రామానికి బైక్‌పై తిరిగి వస్తున్న క్రమంలో మెదక్ మండలం మంబోసిపల్లి శివారులో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. కుటుంబీకులు అతడిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అనిల్ మృతి చెందాడు. మరో వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్టు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

సదాశివపేటలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సదాశివపేట, అక్టోబరు 16: పట్టణ శివారులోని కొత్తచెరువు అలుగు ప్రాంతంలో సుమారు 30 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. చెరువులోకి చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలోకి జారి వలలో చిక్కుకొని మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి ఒంటిపై నలుపు రంగు ప్యాంటు, తెలుపు, ఆకుపచ్చ, నలుపు రంగులతో కూడిన షర్టు ధరించి ఉన్నట్టు స్థానిక సీఐ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు సీఐ వివరించారు.

వెల్దుర్తిలో రేషన్ బియ్యం పట్టివేత

వెల్దుర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన గుట్టుకు విఠల్ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఆర్‌ఐ జయభారత్‌రెడ్డి బుధవారం తెలిపారు. రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడిందన్నారు. పట్టుబడిన బియ్యాన్ని రైస్ మిల్లుకు తరలించినట్లు ఆర్‌ఐ తెలిపారు.

పోలీసు తీరుపై దామరచెరువు గ్రామస్థుల రాస్తారోకో

రామాయంపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దుర్గామాత నిమజ్జనం సందర్భంగా జరిగిన ఓ ఘటనకు సంబంధించి గ్రామస్థుల పట్ల దురుసుగా వ్యవహరించిన కానిస్టేబుల్‌పై చర్య తీసుకోవాలంటూ దామరచెరువు గ్రామస్థులు రాస్తారోకోకు దిగారు. బుధవారం రామాయంపేట చేరుకున్న గ్రామస్థులు పాత హైవేపై సుమారు 30 నిమిషాల పాటు ధర్నా చేపట్టారు. గ్రామ పెద్దలపై దుర్భాషలాడటాన్ని తీవ్రంగా పరిగణించారు. తమ ఊరి కట్టుబాట్లపై పోలీసుల జోక్యం తగదంటూ నిరసనకు దిగారు. సీఐ వెంకట రాజగౌడ్ సముదాయించి ఆందోళన విరమింపజేశారు.

పేదలకు వైద్యసేవలందించేందుకు చర్యలు

● నిజాంపేటలో పీహెచ్‌సీని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



నిజాంపేటలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్, పక్కన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

నారాయణఖేడ్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పేదలకు సక్రమంగా వైద్యసేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. నిజాంపేట మండలకేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరుక్రాంతితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇక నుంచి 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ నిజాంపేట మండలకేంద్రంలో అన్ని కార్యాలయాలు నిర్మింపచేసి పూర్తి స్థాయిలో అధికారులను నియమించాలని కోరారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడంతో మంత్రి సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు, ఇతర పనులకు రూ.6 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి దామోదర్ వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గాయత్రి దేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సంధ్యారాణి, జిల్లాప్రణాళిక మండలి మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, వైద్యాధికారి రాజేశ్వర్ ఉన్నారు. కాగా మంత్రి దామోదర్ రాజనర్సింహ నిజాంపేట మండలకేంద్రానికి రాగా, జహీరాబాద్ ఎంపీ, ఖేడ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొంటుంది: రోహిత్‌రావు



మెదక్ మండలంలోని పాతూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ కల్చరల్/పాపన్నపేట/రామాయంపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతుల కష్టం దళారుల పాలు కావద్దనే ఉద్దేశ్యంతో ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మండలంలోని పాతూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. అదేవిధంగా పాపన్నపేట మండల పరిధిలోని శానాయవల్లిలో, రామాయంపేట మండల పరిధి అక్కన్నపేటలో, పాపన్నపేట మండల పరిధిలోని శానాయవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 473 కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైనన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. 48 గంటల్లో రైతు ఖాతాలో పంట పైసలు జమ చేయనున్నట్టు తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోను దళారులకు తమ ధాన్యాన్ని అమ్మ వద్దని సూచించారు. క్వింటాలుకు రూ.2300 ఇవ్వటమే గాక సన్నవడ్లకు మరో రూ.500 బోనస్ ప్రోత్సాహకంగా అందించనున్నామన్నారు. నిబంధనల కనుగుణంగా ధాన్యం తేవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్‌రావు, డీపీఎం మోహన్, డీఎం సివిల్ సప్లయిస్ హరిక్రిష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform That SMT NASREEN BEGUM W/O MOHAMMED SALEEM, R/o H.NO: 5-3-178, SHANTHI NAGAR, ZAHEERABAD MANDAL DIST SANGAREDDY TELANGANA 502220. My Client SHRIRAM FINNACE LTD. ZAHEERABAD Branch, SANGAREDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING The DOCT NO 882/2024 AN EXISTING DISMANTLE STAGE HOUSE BEARING M.C NO: 5-3-178 bearing Total extent 83.33 SQ SYDS SITUATED AT SHANTHI NAGAR, ZAHEERABAD MANDAL DIST SANGAREDDY TELANGANA 502220. Bounded by: North: HOUSE OF HASEENA BEGUM (H.NO:5-3-177), South: HOUSE OF SAJJAD HUSSAIN (H.NO: 5-3-178/1), EAST: HOUSE OF REHANA BEGUM (H.NO:5-3-196) West: 20-00' WIDE ROAD. Of my client if any person. Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he/she / they may contact the undersign with document proof substantiating his/her/their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643

PUBLIC NOTICE

The General Public is hereby inform That MR. RATHOD HARI SINGH S/O RATHOD CHANDU NAYAK R/o H.NO: 4-12/3, MANNAPUR VILLAGE RAIPALLY PATTI DHANASIRI RAIPALLY, MOGUDAMPALLY MANDAL DIST SANGAREDDY TELANGANA 50221. My Client SHRIRAM FIN NACE LTD. ZAHEERABAD Branch, SANGA REDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING the DOCT NO 1210/2021 AN OPEN RESIDENTIAL PLOT bearing TOTAL EXTENT 605 SQ SYDS AT MANNAPUR VILLAGE RAIPALLY PATTI DHANASIRI RAIPALLY, MOGUDAMPALLY MANDAL DIST SANGAREDDY TELANGANA Bounded by: North: ROAD, South: SURVEY NO 13, EAST: OTHERS HARI SINGH, West: OTHERS HARI SINGH Of my client if any person. Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersign with document proof substantiating his/her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643

PUBLIC NOTICE

The General Public is hereby inform That SMT B.AMARAVATHI W/O B.SANGA MESHWAR R/o BOPANPALLY VILLAGE JHARASANGAM MANDAL DIST SANGA REDDY TELANGANA State. My Client SHRIRAM FINNACE LTD. ZAHEERABAD Branch, SANGAREDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING the DOCT NO 958/2013 OPEN PLOT NO 95 NON AGRICULTURAL SY.NO:24/ bearing TOTAL extent 100.00 SQ SYDS AT SRI MOON LIFE TEAM WORKS INDIA PVT LTD KUPPANAGAR VILL, JHARASANGAM MANDAL MEDAK DIST A.P Bounded by: North:, PLOT NO.96 South PLOT NO:94 EAST; PLOT NO:106 West: 33'-0"FEET WIDE ROAD Of my client if any person./ Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his/her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643

PUBLIC NOTICE

The General Public is hereby inform that Mr. MOHD AHMED S/O MAHMOOD MIYA H.NO.4-225 TURMAMIDI VILL BANTWARAM MANDAL DIST VIKARABAD Telangana State. My Client SHRIRAM FINNACE LTD. ZAHEERABAD Branch, SANGAREDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING the DOCT NO 255/2021 OPEN PLOT NO 44 bearing TOTAL extent 133.33 SQ SYDS AT MOSSA NAGAR, TURMAMIDI TOWN & BANTWARAM MANDAL Bounded by: North: 20,-0 WIDE ROAD, South: PLOT NO 38 & 39 EAST: OPEN PLOT NO.43, West: OPEN PLOT NO.45 Of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his/her/ their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no I party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: SANGAREDDY DISTRICT: AT: SANGAREDDY

I.A No. 1600 of 2024
IN
Appeal Suit CFR No. 3064 of 2024

Between:-
Maddali Murali Krishna & Others ....Petitioners/Appellants
AND
1.The Tahsildar, Patancheru Mandal, Sangareddy District
2.Whomsoever it may concern, ... Respondents/Respondents

Take notice that the petitioners filed the above IA No. 1600 of 2024 in Appeal suit against the judgment in OS No. 862 of 2023 on the file of Hon'ble I Addl. Junior Civil Judge at Sangareddy for declaring petitioners/appellants as legal heirs of LATE MV RENUKA in respect of the property i.e., open plots bearing plot Nos.722 & 723-H, Admeasuring 655 Sq. yards or 547.66 Sq. Meters, in Survey No.666, Balaji Nagar, Patancheru village, Sangareddy Taluk, Medak District. (Now Patancheru Mandal, Sangareddy District) and bounded by: North: 30-0 Wide Road, South: Plot Nos.709 &710, East: Plot No.724, West: Plot No.721. If any person/s have any objection/s, interest or any claim are hereby informed to appear before this Hon'ble court on 25-11-2024 at 10-30 a.m. either in person or through an advocate failing which the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE COURT//
C.SHYAM SUNDER REDDY
M.MALLESH
Advocates
Plot No. 39, H. No. 5-122/39,
RR Homes, Ameenpur, Hyderabad.
Cell: 9908641239,

డీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణ

నర్సాపూర్, అక్టోబరు 16: ఎమ్మెల్సీ ఎన్నికల్లో విధులు నిర్వహించే డిప్యూటీ తహసీల్దార్‌లకు బుధవారం శిక్షణ ఇచ్చినట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు డిజిగ్నేటెడ్ అధికారులుగా నియమితులైన నర్సాపూర్ డివిజన్ పరిధిలోని ఆయా తహసీల్ కార్యాలయాల్లోని డీటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. డివిజన్‌లో ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కోసం 277 దరఖాస్తులు వచ్చాయని అందులో 51 దరఖాస్తులను ఆమోదించినట్లు చెప్పారు. సరైన పత్రాలు, ఫొటోలు జత చేయనందున నాలుగు దరఖాస్తులను తిరస్కరించినట్లు చెప్పారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాదుర్గం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అల్లాదుర్గం తహసీల్దార్ మల్లయ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ శంకర్ యాదవ్, ఐకేపీ ఏపీఎం నాగరాజులు కోరారు. బుధవారం మండలంలోని గడిపెద్దాపూర్‌లో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు విఠల్‌రెడ్డి నాయకులు దుర్గారెడ్డి, సాయిప్రసాద్, ఐకేపీ సీసీలు ఉన్నారు.

పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం

నారాయణఖేడ్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగానికి హానికరమని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం పర్యవేక్షకుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఖేడ్ మండలం చాప్టా కె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, గ్రామ ప్రధాన చౌక్‌లలో యువకులకు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ, చుట్ట, సిగరేట్, జర్దా, తంబాకు, పాన్‌మసాలా ఉపయోగించరాదన్నారు. వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే జరిమానా తప్పదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి

హత్నూర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాసాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి ఊరడమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలన్నారు. దుర్గామాత ఆలయ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రోడ్ల అభివృద్ధికి రూ.20.80 కోట్లు



గుమ్మడిదల: కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పటాన్‌చెరు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 20.80కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజ్ఞప్తికి స్పందించి నిధులను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కోటి పది లక్షలతో పటాన్‌చెరు మండలం పాషమైలారం గ్రామం నుంచి కిర్బీ పరిశ్రమ క్యాసారం మీదుగా ఓడీఎఫ్ ఫ్యాక్టరీ వరకు రోడ్డు, హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణం. 2.50కోట్లతో లక్దారం గ్రామం నుంచి బేగంపేట వరకు రోడ్డు, వాగుపై హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణం, రూ.3కోట్లతో భానూర్ గ్రామం నుంచి బుల్కాపురం వరకు మంజీరా రోడ్డు నిర్మాణంతో పాటు ఇతర రహదారులు, బ్రిడ్జీల పనులు చేపడతామన్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుమ్మడిదల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ. 56 లక్షల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ తులసీ దాస్, మాజీ ఉప సర్పంచు ఎం నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: మెదక్ కలెక్టర్



చిన్నశంకరంపేట జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

చిన్నశంకరంపేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులకు సైన్స్ మ్యాథ్స్ పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేయగా సరైన సమాధానం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విద్యార్థులు చక్కగా విని మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల స్థితిగతులపై ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కోహీర్, అక్టోబరు 16(ఆంధజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు హాస్టల్లో వసతులు కల్పించే గదుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలో వంటగదితో విద్యార్థులకు ఇబ్బందులు కలగడంపై ఆయన గురుకుల పాఠశాలను సందర్శించి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో భారతి పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు ఉన్నారు.

వైభవంగా గర్భన్యాస కౌముది వ్రత మహోత్సవం

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి మండలం పసల్‌వాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆశ్రమంలో బుధవారం ఆశ్రమ వ్యవస్థాపకుడు మహేశ్వరశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో గర్భన్యాస కౌముది వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ వ్రత మహోత్సవం రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. కార్యక్రమానికి సంగారెడ్డి పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

పేద విద్యార్థుల చదువుకు చేయూత



మెడ్విన్‌సంస్థ కార్యాలయంలో విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థులు విద్యలో రాణించేందుకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తున్నామని మెడ్విన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలోని మెడ్విన్ సంస్థ కార్యాలయంలో బుధవారం 15మంది పేద విద్యార్థులకు రూ.3 లక్షల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల చదువు మధ్యలో ఆగిపోవద్దనే ఉద్దేశ్యంతో అనాధలైన బాలికలను గుర్తించి గత మూడేళ్లుగా ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. పిల్లలకు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చిన విజయ చిత్ర ఫౌండేషన్, బ్రదర్ ఆఫ్ గార్బల్ ప్రొవిజన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు వెంకటేశం, మెడ్విన్ సంస్థ కో ఆర్డినేటర్లు స్వప్న, ముజీబ్, పిల్లల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దశంకరంపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్లసంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దశంకరంపేట మండలపరిధిలోని కమలాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నుంచి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

హవేళిఘణపూర్, అక్టోబరు 16,(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి బుధవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అర్హులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా సేవలు అందించాలని సూచించారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that SMT RATHOD MINAKASHI W/O RATHOD SANTOSH H.NO 13-36 UPPARPALLY THANDA VILL MOGUDAMPALLY MANDAL DIST SANGAREDDY Telangana State. My Client SHRIRAM FINNACE LTD. ZAHEERABAD Branch, SANGAREDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING the DOCT NO 5163/2024 House bearing 9-10/D/A/5/1/A/1 TOTAL extent 120.00 SQ SYDS AT PASTAPUR ZAHEERABAD TOWN & SANGAREDDY DIST Bounded by: North: ROAD, South: PREM SAGAR, EAST: ROAD, West: LAXMAPPA Of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersingh with document proof substantiating his /her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643

PUBLIC NOTICE

The General Public is hereby inform That MR. RATHOD RAMESH S/o RATHOD KUBYA NAYAK R/O H NO: 2-93, CHILEPALLY VILLAGE THANDA POST YELGOI VILLAGE, JHARASANGAM MANDAL DIST SANGAREDDY TELANGANA State. My Client SHRIRAM FINNACE LTD. ZAHEERABAD Branch, SANGA REDDY Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That BEARING the DOCT NO 3054/2016 AN OPEN RESIDENTIAL PLOT NO: 50/PART (SOUTHERN SIDE), NON AGRICULTURAL bearing TOTAL extent 138.88 SQ SYDS AT MANGAGAPURAM HOUSING COLONY, PASTAPUR VILL & GRAM PANCHAYAT ZAHEERABAD MANDAL MEDAK DIST SANGAREDDY. Bounded by: North: REMAINING PLOT NO 51/PART (NORTHERN SIDE) South: PLOT NO:49, EAST: PLOT NO: REMAINING SURVEY NO 98/EOF SMT CHANDRAMMA, West: ROAD Of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersingh with document proof substantiating his/her/their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- Arvind Kulkarni Advocate,
SANGAREDDY, PIN NO:502001
CELL: 8498832643